

నల్లగొండ

# సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

17 శనివారం అక్టోబర్ 2026 పేజీలు: 3


# జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

- రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి




**నల్లగొండ-(సత్య నిష్ఠ):** జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి శాశ్వతం చేయాలని అఖిల భారత కార్మిక సంఘ సమాఖ్య రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జాతీయ ఆరోగ్య మిషన్ అన్ని విభాగాల ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం 4 రోజులుగా నిర్వహిస్తున్న సమ్మెకుశుక్రవారం రోజున ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న వార్షిక వేతన పెంపులు, పండుగ కానుక, వేతన సవరణ బకాయిలను విడుదల చేయాలని, ప్రతి నెలా 1వ తేదీన వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత, బీమా సౌకర్యం, ఆరోగ్య బీమా సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో ప్రాణాలు పణంగా పెట్టి ప్రజలకు సేవలు అందించిన వైద్య ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోవడం విచారకరమని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, ఉద్యోగుల హక్కుల సాధన పోరాటానికి తమ సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. గత నాలుగు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కే.ఎస్. రెడ్డి, సహాయ కార్యదర్శి ఎండి. జానీ, జాతీయ ఆరోగ్య మిషన్ ఐక్య కార్యాచరణ సమితి జిల్లా నాయకులు డాక్టర్ హరిప్రియ, దయానంద్, సైదయ్య, సురేష్, ఉపేందర్, గణేష్, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఎగ్జిబిషన్ ప్రారంభం

- వంట పాత్రలు కొనుగోలు చేసి బోణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి
- కుటుంబ సమేతంగా వచ్చి వినోదాలను ఆస్వాదించండి
- ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్, జ్యోతి ప్రసన్న



**దేవరకొండ- అక్టోబర్ 16( సత్య నిష్ట):** దసరా పండుగను పురస్కరించుకుని దేవరకొండ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్ గారు, వారి సతీమణి శ్రీమతి జ్యోతి ప్రసన్న గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లు, వినోద కార్యక్రమాలను పరిశీలించారు. వంట పాత్రలు కొనుగోలు చేసి బోణీ చేసిన ఎమ్మెల్యే గారి సతీమణి జ్యోతి ప్రసన్న గారు ఎగ్జిబిషన్ ప్రారంభం అనంతరం ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి జ్యోతి ప్రసన్న గారు వంట పాత్రల స్టాల్‌ను సందర్శించి, పలు వంట పాత్రలను కొనుగోలు చేసి వ్యాపారులకు తొలి విక్రయంతో బోణీ చేశారు. పండుగ సందర్భంగా ఎగ్జిబిషన్‌లో వ్యాపారాలు నిర్వహిస్తున్న చిరు వ్యాపారులకు ప్రోత్సాహం లభించేలా ఆమె కొనుగోళ్లు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**చిన్నారులకు వినోదం.. కుటుంబాలకు ఆహ్లాదం**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. దసరా పండుగ సందర్భంగా ప్రజలకు ఆహ్లాదాన్ని, చిన్నారులకు ఆనందాన్ని అందించేందుకు ఇలాంటి ఎగ్జిబిషన్లు ఉపయోగపడతాయని అన్నారు. చిన్నపిల్లలు ఆడుకునేందుకు వివిధ రకాల ఆటవస్తువులు, అన్ని వయసుల వారికి వినోదాన్ని అందించే ఆటలు ఏర్పాటు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు.

**కుటుంబ సమేతంగా వచ్చి ఆనందించండి**

దసరా సెలవుల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఎగ్జిబిషన్‌ను సందర్శించి, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందంగా గడపాలని ఎమ్మెల్యే ప్రజలకు పిలుపునిచ్చారు. చిన్నారులకు వినోదంతో పాటు కుటుంబ సభ్యులందరికీ ఉత్సాహాన్ని అందించేలా ఎగ్జిబిషన్‌ను ఆస్వాదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పున్న వెంకటేశ్వర్లు, మహమ్మద్ రియాజ్, పట్టణ కౌన్సిలర్లు, దొండేటి మల్లారెడ్డి, కిన్నెర హరికృష్ణ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

- కోదాడ పట్టణం 9వ వార్డు టీడీపీ సమన్వయ కమిటీ ఎన్నిక
- పార్టీ బలోపేతానికి అందరం కలిసికట్టుగా కృషి చేద్దాం



**కోదాడ - అక్టోబర్ 16 (సత్యనిష్ట)** కోదాడ పట్టణ ములో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయుటకు మాజీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఓరుగంటి ప్రభాకర్, పట్టణ అధ్యక్షుడు కట్టా సతీష్ తెలుగుదేశం పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరుగు తుందని మాజీ ఇన్‌ఛార్జ్ ఓరుగంటి ప్రభాకర్ అన్నారు. శు క్రవారం కోదాడ పట్టణం లోని సాలార్జంగ్‌పేట 9వ వార్డులో తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీని పట్టణ అధ్యక్షుడు కట్టా సతీష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీకి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు నాయకులు, కార్యకర్తలు సైనికులా కష్టపడి పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. బడుగు బలహీన వర్గాలకు ఎప్పుడూ తెలుగుదేశం పార్టీయే పెద్దపీట వేసిందని, ఎన్నో పదవులు కట్ట బెట్టి గౌరవించిందని గుర్తు చేశారు. ప్రజల సమస్యలపై పార్టీ తరఫున పోరాడతామని స్పష్టం చేశారు. సమన్వయ కమిటీ అధ్యక్షుడిగా గుండాల ఉపేందర్, ఉపాధ్యక్షులుగా సోమగాని వీర వెంకట్, ప్రధాన కార్యదర్శిగా షేక్ ఆఫీజ్ తో పాటు ఇతర సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పట్టణ ప్రధాన కార్యదర్శి సంపేట బాలకృష్ణ, సాతులూరి గురవయ్య, కోదాటి గురవయ్య, వెంకన్న, కోదాడ రేవంత్ రెడ్డి, అనిల్, ప్రవీణ్, వీరబాబు, వీర వెంకట్, ఆశిష్, పాపయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

- కాపుగల్లు ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా దాతృత్వ దినోత్సవం



కోదాడ – అక్టోబర్ 16 (సత్యనిష్ఠ) ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అభ్యసనను ప్రోత్స హించేందుకు ఎంపీపీఎస్ బీసీ కాలనీ కాపుగల్లు పాఠశాలలో శుక్రవారం దాతృత్వ దినోత్సవాన్ని నిర్వహించారు. దాతలు మండవ హరిత, మండవ సాయి భార్గవ, మండవ వెంకట సాయి భూషణ్, హితేష్‌లు సుమారు రూ.10,000 విలువైన నోటు పుస్తకాలు, స్టేషనరీ సామగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యా దానం మహా దానమని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం దాత లు ముందుకు రావడం అభినంద నీయమని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కె. విజయ సారథి, ఉపాధ్యాయులు ఎం. సురేందర్ రెడ్డి, ఎర్రంశెట్టి రమాదేవి తదితరులు పాల్గొని దాతలను సత్కరించి ప్రశంసించారు.

## రాయపూడి ఆర్యవైశ్య మిత్రమండలి ఆధ్వర్యంలో మూలా నక్షత్ర వేడుకలు

- పేద మహిళలకు చీరల పంపిణీ, అన్నదాన కార్యక్రమం
- కోదాడ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ పారా సీతయ్య



కోదాడ–అక్టోబర్ 16 (సత్యనిష్ఠ) దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సరస్వతి అమ్మవారి మూలా నక్షత్రం సందర్భంగా రాయపూడి ఆర్యవైశ్య మిత్రమండలి ఆధ్వర్యంలో శుక్రవారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ ఆవరణలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకల అనంతరం పేద మహిళలకు నూతన చీరలను పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి కోదాడ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ పారా సీతయ్య లు ముఖ్య అతిథులుగా పాల్గొని చీరల పంపిణీ చేసిన అనంతరం అన్నదానం ప్రారంభించి మాట్లాడారు. దేవీ శరన్నవరాత్రి వేళ పండుగ వాతావరణం లో నిరు పేదలకు సహాయం చేయడం, అన్నదానం నిర్వహించడం ఎంతో అభినంద నీయమని కొనియాడారు. తోటి వారికి సేవ చేయడంలో రాయపూడి మిత్రమండలి సభ్యులు ముందుండడం అభినందనలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు గరినే కోటేశ్వరరావు, నీలా సత్య నారాయణ, రాయపూడి వెంకట నారాయణ, ఇమ్మడి సతీష్ బాబు, బెలిదే అశోక్, బండారు శ్రీనివాస రావు, బ్రహ్మానందం, పురుషోత్తం, బూరెల కరుణాకర్, జగినీ ప్రసాద్, సైదారావు, వెంపటి వెంకట రమణ, లక్ష్మణ్, చల్లా విజయ శేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం 2005, 10వ ఆవిర్భావ దినోత్సవం

- పది సంవత్సరాల కాలాలలో ఎన్నో విజయాలు
- ఆర్టిఐ కార్యకర్తలు ప్రజలకు విస్తృత సేవలు అందించారు



కోదాడ – అక్టోబర్ 16 (సత్యనిష్ఠ) కోదాడ పట్టణంలో ఎమ్మెస్ జూనియర్ కాలేజీలో సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షులు బత్తిని నాగేశ్వర రావు నియోజకవర్గ అధ్యక్షులు గడ్డం అంజి అధ్యక్షతన సమాచార హక్కు రక్షణ చట్టం 2005 పదో ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ పది సంవత్సరాల కాలంలో ఆర్టిఐ కార్యకర్తలు ప్రజలకు ప్రభుత్వ అధికారుల మధ్య వారధిగా పని చేయటం చాలా అభినందనీయం. ప్రజలకు కావలసిన అనేక సమస్యల ను పరిష్కరించడం లో ముందంజలో ఉన్నారు. అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయడం జరిగింది. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమా లను ప్రజలకు ప్రభుత్వ అధికారుల ద్వారా అందించడం లో కీలకమైన పాత్ర పోషించారు. ప్రభుత్వ కార్యాలయాల లో ఆర్టిఐ బోర్డులను ఏర్పాటు చేయించడం లోనూ, చట్టాలపై అవగాహన కల్పించడం లో ఈ సంఘం ఎంతో ముందంజ లో ఉంది. సమాచార హక్కు చట్టం యొక్క విధి విధానాలను గ్రామ స్థాయి వరకు తీసు కెళ్లడంలో కార్యకర్తల కృషి ఎంతో ఉన్నది. గ్రామ స్థాయిలో కూడా సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. అనేక సామాజిక సేవా కార్యక్రమాల లోని ఆర్టిఐ సొసైటీ చాలా మందిలో ఉన్నది. సమావేశం అనంతరం సమాచార హక్కు రక్షణ చట్టం 2005 యొక్క కేకు కటింగ్ చేసి ఒకరి కొకరు శుభాకాంక్షలు తెలుపు కోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్, కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి గడ్డం అంజి గెల్లా పవన్, వీరబాబు, అబ్బురామయ్య, రిటైర్డ్ టీచర్ వెంకటయ్య, జగన్మోహన్, వీరాంజనేయులు, మోహన్, లక్ష్మయ్య, నూరిద్దీన్, చందు, హరీష్, వెంకటేశ్వర్లు, రహీం, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామాలయంలో ఘనంగా కుంకుమ పూజలు, 2000 మందికి అన్నదానం

- కోదాడ కోదండరామాలయంలో ఘనంగా లలితా సహస్రనామ కుంకుమ పూజలు
- అమ్మవారి కరుణాకటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి
- అన్నదానం పుణ్యకార్యం మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు



కోదాడ – అక్టోబర్ 16 (సత్యనిష్ఠ) దేవి శరన్నవ రాత్రులలో భాగంగా సరస్వతి అమ్మవారి మూలా నక్షత్రం సందర్భంగా శు క్రవారం కోదాడ పట్టణం లోని శ్రీ కోదండ రామాలయంలో నాగుబండి వీరయ్య, భద్రమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లలితా సహస్రనామ కుంకుమ పూజా కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహిం చారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు తాంబూలాలను అందజేశారు. అనంతరం సుమారు 2,000 మందికి పైగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామా రావులు పాల్గొని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ దేవీ శరన్నవ రాత్రి పర్వదినాన అమ్మవారి కరుణా, కటాక్షం కోసం ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినం ద నీయమన్నారు. ట్రస్ట్ నిర్వాహకులు పేదలకు సహాయం చేయడం ఎంతో స్ఫూర్తి దాయక మని కొని యాడారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. కీర్తిశేషులు యర్రా వెంకట నారాయణ గారి జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ కార్యక్రమం లో యర్రా భారతమ్మ కుమారులు యర్రా శ్రీనివాస రావు, యర్రా చంద్రశేఖర్, యర్రా వశిష్ట, బిక్కు మళ్ల నాగ భూషణరావు , కొండల్ రెడ్డి, పైడిమర్రి నారాయణ రావు, గరిడేపల్లి లక్ష్మణ్ రావు, పందిరి సత్య నారాయణ, గరినే శ్రీధర్, ఓరుగంటి బ్రహ్మం,కోమరగిరి రంగారావు, గాదంశెట్టి శ్రీను, యాద సుధాకర్, యాద శ్రీను, కె. రవి, గరిణే శేషగిరి రావు, కోదాడ ఆర్యవైశ్య పుర ప్రముఖులు మరియు అశేష భక్త జనం పాల్గొన్నారు.

## రైతులకు ఉపయోగపడని సాగునీరు



కోదాడ – అక్టోబర్ 16 (సత్యనిష్ఠ) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజక వర్గంలో నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారా సరఫరా జరుగు తున్న నీరు సాగు నీటికి అర కోరగానే ఉపయోగ పడుతుందని అధికారుల నిర్లక్ష్యం వల్ల, లెవెల్ మెయింటినెన్స్ చేయక పోవడం వల్ల అనేక మంది రైతులు సాగర్ కాలవ లోనే నుండి పూర్తి స్థాయిలో నీరు అందక అనేక ఇబ్బంది లకు గురవు తున్నారని రైతు సంఘం నేత, అభ్యుదయ రైతు మార్నేట్టి నరసింహారావు తదితర రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక ఎకరానికి లక్షల్లో పెట్టుబడి కన్నీరు పెడుతున్నారని తప్ప కాలవలో నీరు అందడం లేదు. మీరు వృధా చేయకుండా ప్రత్యేక దృష్టి పెట్టి అధికారులు లెవెల్ మైంటైన్ చేయక పోవడం, కళ్ళ ముందు నీరు ఉన్న ఉపయోగ పడని పరిస్థితి దాపు రించింది తక్షణమే తూముల ద్వారా కాలవలో నీరు పూర్తి స్థాయిలో మెయింటినెన్స్ చేసే విధంగా చర్యలు తీసు కోవాలని కోరారు. ఇవి సాగు నీళ్ల కావు, రైతుల చావు నీళ్ళుగా మారాయి, మూడు రోజుల నుంచి కూడా 3 అడుగుల నీరు వస్తుంది. ఇవి కాల్వ మీద మోటార్లు వున్న కొద్ది మంది రైతులు కు మాత్రమే ఉపయోగ పడుతుందని 70% రైతులు ఇబ్బందులకు గురవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఎవరికి ఉపయోగం లేదని రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారూ. ఎన్ఎస్పి అధికారులు చర్యలు చేపట్టి పొట్ట దశలో ఉన్న వరి పంటలు కాపాడాలి, సాగర్ ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎన్నికల్లో గెలవాలి

- కార్యకర్తలకు రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పిలుపు



**విఆర్ పురం-సత్య నిష్ఠ :** పోలవరం జిల్లా మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం పార్టీ బలపరించిన అభ్యర్థిలను గెలిపించే దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని, పార్టీ విజయానికి సమష్టిగా పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. వి.ఆర్.పురం మండలంలోని బొప్పెన భీమయ్య కార్యాలయం వద్ద నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రజల తరపున నిరంతరం పోరాడాలని, ఎన్నికల్లో ప్రజా సమస్యలను ప్రధానంగా ప్రస్తావించాలని సూచించారు. పార్టీ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు లోకనాథ్ పోలవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా నాయకులు మండల నాయకులు మండల నాయకులు పాల్గొని ఎన్నికల కార్యాచరణపై చర్చించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు సున్నంరాజులు, లోతా.రామారావు, పల్లపు. వెంకట్, ఎం.వాణిశ్రీ, ఐ.వి,మేకల. నాగేశ్వరావు, పులి.సంతోష్ కుమార్, బాబు. బోర్రయ్య, సీసం.సురేష్, సత్యనారాయణ, సీతారామ య్య, ఎస్.చినబాబు తదితరులు పాల్గొన్నారు.

# పాండవుల జీవితం నేటి తరానికి ఆదర్శం

- గరిడేపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ



**సత్య నిష్ఠ ఆర్ సి హుజూర్నగర్ గరిడేపల్లి:** పాండవుల జీవితం, వారు ఎదుర్కొన్న కష్టాలు, వాటిని అధిగమించిన తీరు నేటి తరానికి ఆదర్శప్రాయమని గరిడేపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గల ముదిరాజుల కులదైవమైన పాండవుల ఆలయాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటమ్మ మాట్లాడుతూ మహాభారతంలో పాండవులు అనుసరించిన జీవన విధానం, ధర్మం పట్ల వారు చూపిన నిబద్ధత, జీవితంలో ఎదురైన కష్టసుఖాలను అధిగమించిన తీరు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పాండవుల ఆదర్శాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపుర అంజన్ రెడ్డి, పైడిమర్రి రంగనాథ్, పెండెం శ్రీనివాస్ గౌడ్, బండ నర్సిరెడ్డి, కర్నే అరుణ లక్ష్మీనారా యణ, ముదిరాజ్ కులస్తులు చామకూరి నాగేశ్వరరావు, చామకూరి దశరథ, ప్రధాని సైదులు, జిట్టబోయిన పకీరయ్య, మత్స్యకార్మిక సహకార సంఘం డైరెక్టర్లు, పలువురు ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

## గిరిజన ఉప ప్రణాళిక కింద పశుగ్రాస పంటల

# సాగుపై రైతులకు శిక్షణ

**ఎర్ర చెరువు తండాలో పశుగ్రాస పంటల సాగుపై అవగాహన కార్యక్రమం**




**తిరుమలగిరి-సాగర్ అక్టోబర్ 16(సత్యనిష్ఠ):** గిరిజన రైతుల ఆర్థిక అభివృద్ధి, పశుసంపదకు అవసరమైన పౌష్టిక పశుగ్రాసం అందుబాటును పెంపొందించే లక్ష్యంతో గిరిజన ఉప ప్రణాళిక కింద ఎర్ర చెరువు తండాలో పశుగ్రాస పంటల సాగుపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు వివిధ రకాల పశుగ్రాస పంటల సాగు పద్ధతులపై శాస్త్రీయ అవగాహన కల్పించడంతో పాటు పశుగ్రాస విత్తనాలు, కాండం ముక్కలు, అవసరమైన వ్యవసాయ సామగ్రి మరియు పిచికారీ యంత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పశువులకు ఏడాది పొడవునా నాణ్యమైన, పోషక విలువలు కలిగిన పశుగ్రాసాన్ని అందించడం ద్వారా పాల ఉత్పత్తి, పశువుల ఆరోగ్యం మరియు రైతుల ఆదాయాన్ని మెరుగుపరచుకోవచ్చని తెలిపారు. పశుగ్రాసం కొరతను అధిగమించేందుకు రైతులు తమ భూమిలో కొంత భాగాన్ని పశుగ్రాస పంటల సాగుకు కేటాయించాలని సూచించారు. శిక్షణలో భాగంగా పశుగ్రాస పంటల ఎంపిక, భూమి తయారీ, విత్తనాలు మరియు కాండం ముక్కల ద్వారా నాటే విధానాలు, ఎరువుల నిర్వహణ, నీటి నిర్వహణ, కలుపు నివారణ, చీడపీడల నియంత్రణ మరియు పశుగ్రాసం కోతకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా అధిక దిగుబడినిచ్చే బహువార్షిక పశుగ్రాస రకాలను సాగు చేయడం ద్వారా దీర్ఘకాలికంగా పశుగ్రాస అవసరాలను తీర్చుకోవచ్చని వివరించారు. పశుగ్రాస పంటల సాగు ద్వారా పశువుల పెంపకానికి అయ్యే ఖర్చును తగ్గించడంతో పాటు పాడి పరిశ్రమను మరింత లాభదాయకంగా మార్చుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు జె. అరుణ కుమారి (ప్రధాన అధికారి), వైద్యులు ఎస్. శ్రీనివాస రావు, వైద్యులు డి. పద్మజ శాస్త్రవేత్తలు, ఎర్ర చెరువు తండా సర్పంచ్, ఉత్తమ రైతు బాలకృష్ణ, మహిళా రైతులు మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.

# అపూర్వ సమ్మేళనం



**సత్య నిష్ఠ ఆర్ సి హుజూర్నగర్:** మండలంల పరిధిలోని గడ్డిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 1984--85 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు గురువారం 40 సంవత్సరాల తర్వాత ఆత్మీయంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. నాలుగు దశాబ్దాల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడంతో పూర్వ విద్యార్థులు ఆనాటి పాఠశాల జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమ చిన్ననాటి మిత్రులను కలుసుకుని అప్పటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా తాము విద్యాభ్యాసం చేసిన గడ్డిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు రూ.10 వేల విలువైన పోడియంను పూర్వ విద్యార్థులు బహుమ తిగా అందజేశారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం సంతోషంగా ఉందని వారు తెలిపారు. కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు రామినేని సత్యం, వెంకయ్య, జానీ మియా, వీరారెడ్డి, రమేష్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు ప్రమాణ స్వీకార మహోత్సవం

**రాష్ట్ర కార్యవర్గంలో పలువురికి చోటు**

**కోదాడ – అక్టోబర్ 16 (సత్యనిష్ఠ)** తెలంగాణ పి ఆర్ టి యు రాష్ట్ర సమావేశం, ప్రమాణ స్వీకార మహోత్సవం శుక్రవారం జరిగాయి. ఈ సమావేశం లో సూర్యాపేట జిల్లా కోదాడ నియోజక వర్గం పరిధి లోని నడిగూడెం మండలం నుండి కార్యవర్గం లో పలువురికి ప్రాధాన్యత దక్కడం మన నడిగూడెం మండలానికి గర్వ కారణం. ఈ రోజు పి ఆర్ టి యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న నడిగూడెం మండలానికి చెందిన మన సంఘ నాయకుల కు నడిగూడెం మండల శాఖ తరపున హృదయ పూర్వక శుభాకాంక్షలు,అభినందనలు తెలియజేస్తున్నాము. రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు స్వీకరిస్తున్న మన సంఘ నాయకులు, 1 కొల్లు నాగేశ్వర రావు, జి హెచ్ ఎమ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, 2 బందారు చంద్రారెడ్డి ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, 3 బత్తిని శ్రీనివాసరావు ఎస్ ఏ, రాష్ట్ర ఉపాధ్యక్షులు,




4 పొలూరి శ్రీనివాసరెడ్డి ఎస్ జి టి, రాష్ట్ర కార్యదర్శి, మీ సమర్థ వంతమైన నాయకత్వం లో పి ఆర్ టి యు టి ఎస్ మరింత బలోపేతం కావాలని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మీరు చేస్తున్న కృషి విజయ వంతం కావాలని మనసు స్ఫూర్తిగా కోరు కుంటున్నాము. మీ సేవాభావం, అంకిత భావం, నాయకత్వ లక్షణాలు నడిగూడెం మండలానికే కాకుండా మొత్తం ఉపాధ్యాయ సమాజానికీ గర్వ కారణం. మీ పదవీ కాలం విజయ వంతంగా సాగాలని, మీకు ఆయురా అరోగ్యాలు, ఆనందం, గౌరవం, మరెన్నో ఉన్నత విజయాలు కలగాలని ఆకాంక్షిస్తూ పి ఆర్ టి యు నడిగూడెం మండల అధ్యక్ష కార్యదర్శులు కాసాని నాగేశ్వర రావు, బత్తిని గోపి నడిగూడెం మండల శాఖ తరపున కోరారు.

# పవర్లూమ్ కార్మికుల కూలి రేట్లు పెంచాలి

**కార్మిక శాఖ అధికారులు జోక్యం చేసుకోవాలని కోరుతూ ధర్నా**






**నల్లగొండ–అక్టోబర్ 16 (సత్యనిష్ఠ):** పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పవర్లూమ్ కార్మికుల కూలి రేట్లు పెంచాలని 4 రోజులుగా సమ్మె చేస్తున్న స్పందించని యాజమాన్యంపై కార్మిక శాఖ అధికారులు జోక్యం చేసుకోవాలని తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు. శుక్రవారం తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నల్గొండ కార్మిక శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అసిస్టెంట్ కమిషనర్ అరుణ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ సెప్టెంబర్ 30 తో పవర్లూమ్ కార్మికుల కూలీరేట్ల ఒప్పంద గడువు ముగిసిందని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా నూతన రేట్లు పెంచాలని గత నాలుగు నెలలుగా అనేకమార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం జరిగిన ఒప్పందంలో నెలకు కిలో బెల్లం ఇవ్వాలని నిర్ణయించినప్పటికీ అమలు చేయలేదని ఆరోపించారు. కూలి రేట్లు పెంచినప్పటికీ బట్టలు తయారు చేసే రకం మార్చి కూలి గిట్టుబాటు కాకుండా కార్మికుల శ్రమదోపిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ప్రస్తుతం ఇస్తున్న కూలి రేట్లు ఏమాత్రం సరిపోవటం లేదని కుటుంబాలు గడవక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో పెద్ద పండుగ దసరా పండుగ రోజు కార్మికులను సమ్మెలోకి దింపి పస్తులు ఉండే విధంగా యాజమాన్యం వ్యవహరించిందని ఆరోపించారు. తక్షణమే కార్మిక శాఖ అధికారులు జోక్యం చేసుకొని యాజమాన్యంతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి కూలీ రేట్లు పెంపు దల చేసి సమ్మె విరమింపజేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ గంజి రాజేష్, పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గంజి నాగరాజు, ఉపాధ్యక్షులు పెండెం బుచ్చి రాములు ,ప్రచార కార్యదర్శి పసునూరి యోగానందం పద్మా నగర్ ఏరియా కార్యదర్శి సూరపల్లి భద్రయ్య , కోశాధికారి ఎలగం అంజనేయులు, ఇండస్ట్రియల్ ఏరియా కార్యదర్శి దేవులపల్లి గిరిబాబు కోశాధికారి నిమ్మనగోటి సైదులు నాయకులు పోశం గిరి రాపోలు ప్రభాకర్, బోగు సతీష్, దొంత యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# పంటలు వేయవద్దనడం దారుణం

- ప్రతి ఎకరానికి రూ. 40,000 ఇచ్చి ఆదుకోవాలి
- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏరుకొండ అబ్బయ్య



**మర్రిగూడ–సత్యనిష్ఠ:** రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం పేరుతో రైతులు పంటలు వేయవద్దంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏరుకొండ అబ్బయ్య తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వ్యవసాయం చేయకపోతే రైతులు, వారి కుటుంబాలు ఎలా బతకాలని ఆయన సూటిగా ప్రశ్నించారు ఈ సందర్భంగా ఏరుకొండ అబ్బయ్య మాట్లాడుతూ దేశానికి వెన్నెముక అయిన రైతు వ్యవసాయం చేయలేని పరిస్థితి వస్తే వారి కుటుంబాల పోషణ తీవ్ర భారమవుతుంది. రైతుల కష్టాలను ప్రభుత్వం వెంటనే గ్రహించాలి పంటలు వేయకూడదని చెప్పేముందు, రైతుల జీవనోపాధి దెబ్బతినకుండా ప్రభుత్వం ప్రతి ఎకరానికి రూ. 40,000 చొప్పున తక్షణ ఆర్థిక సహాయం ప్రకటించాలి రైతుబంధు / రైతుభరోసా తరహాలోనే ఈ సహాయక మొత్తాన్ని ఎటువంటి జాప్యం లేకుండా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోనే జమ చేయాలి క్లిష్ట సమయాల్లో రైతుల జీవనోపాధిని కాపాడి, వారి కుటుంబాలకు సంపూర్ణ భరోసా కల్పించాల్సిన గురుతర బాధ్యత రాష్ట్ర పైనే ఉంది. రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తే అన్నదాతల తరపున పోరాటాలను ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## అక్టోబర్ 18న బిపి, షుగర్, ఫిట్స్, పక్షవాతం రోగులకు ఉచిత వైద్య శిబిరం

- ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు కంప్యూటర్, కరాటే శిక్షణ శిబిరం ప్రారంభం

**నల్లగొండ–అక్టోబర్ 16 (సత్యనిష్ఠ):** నర్రా రాఘవరెడ్డి స్మారక ప్రజా వైద్యశాల మరియు ఎంవిఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో షుగర్, బీపీ, ఫిట్స్, పక్షవాతం రోగులకు 2026 అక్టోబర్ 18 మూడో ఆదివారం ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం కార్యనిర్వాహక కార్యదర్శి పీ నర్సిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జబ్బులు ఉన్నవారు 2, 3 రోజులకు ముందే టెస్టులు చేసుకుని, ప్రస్తుతం వాడే మందులు డాక్టర్ రాసిన స్లిప్పులు మరియు పరీక్ష రిపోర్టులు తీసుకొని రావాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ గోపాలం శివన్నారాయణ పాల్గొంటారు. ఇంటర్, డిగ్రీ తోపాటు పై చదువులు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు, నిరుద్యోగులకు మా సంస్థ ఆధ్వర్యంలో లి ఉచిత కంప్యూటర్, కరాటే శిక్షణ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కంప్యూటర్ నేర్చుకోవా లన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. స్థలం: ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం, బస్టాండ్ రోడ్, నల్లగొండ.ఇంకా ఇతర వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను 9490098311, 9959342190, 9912249494 సంప్రదించగలరని కోరుతున్నాం.